ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

పెనుమంట్ర: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశం మార్టేరు వేణుగోపాల ఆడిటోరియంలో మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు నిర్వహించారు. శిక్షణలో యోగ, కుంగ్‌ఫూ, కరాటే, గీతా శ్లోకాలు, కూచిపూడి, సంగీతం, కోలాటాలలో 190 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు, తాడేపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతర ఉత్సవాలు

యలమంచిలి: మేడపాడు గ్రామ దేవతలు కొర్లపాటి వెంకమ్మ., కనకదుర్గమ్మ., జువ్వాలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో 25, 26 తేదీలలో జాతర నిర్వహించారు. ఐదు రోజుల తీర్థ ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని సారె, చలివిడి, పానకాలతో మొక్కులు తీర్చుకున్నారు. జూన్ 2న అన్న సమారాధనతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

పెనుగొండలో కోట్లమ్మ, మారెమ్మ జాతర

పెనుగొండ: పట్టణంలోని కోట్లమ్మ మారెమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలను మంగళవారం వైభవంగా ప్రారంభించారు. పోతురాజు ఆలయం వద్ద నుంచి జాతర మహోత్సవాలు ప్రారంభించి, భక్తులు అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. మూడు రోజుల పాటు కొనసాగే ఉత్సవాలు గురువారం తీర్థంతో ముగుస్తాయి. చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానుండడంతో కమిటీ సభ్యులు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

కొప్పర్రులో పల్లాలమ్మ జాతర

నరసాపురం రూరల్: కొప్పర్రులో వేంచేసియున్న శ్రీ పల్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం నిర్వహించారు. గ్రామం పాడి, పంటలు, సుఖ సంతోషాలతో ఉండాలనే సంకల్పంతో గ్రామ దేవత జాతరను ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తుంటామని గ్రామస్తులు పేర్కొన్నారు. బుధవారం అన్న సమారాధన నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.


వెంకమ్మ అమ్మవారు


కనకదుర్గమ్మ అమ్మవారు


జువ్వాలమ్మ అమ్మవారు

చింతలతోటలో దేశాలమ్మ జాతర

పాలకొల్లు సెంట్రల్: చింతలతోటలో కొలువై ఉన్న దేశాలమ్మ అమ్మవారి 52వ జాతర మహోత్సవాలు సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతరలో కళాకారుల నృత్యాల నిమిత్తం ప్రధాన రహదారిలో 12 స్టేజీలను ఏర్పాటు చేశారు. మంగళవారం జాతరలో గరగల నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు.

నేడు చాంబర్స్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సినర్జిన్‌లాబ్స్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఏదైనా డిగ్రీ (కెమిస్ట్రీ), పీజీ (కెమిస్ట్రీ), బీటెక్, బీఈ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. వివరాలకు సెల్ నంబర్‌లో 97013 94660లో సంప్రదించాలన్నారు.



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

పాలకొల్లు సెంట్రల్: కౌంటింగ్ తరువాత ఎన్నికల కోడ్ ముగిసే వరకూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని ఆర్వో బీఎస్ నారాయణరెడ్డి సూచించారు. మునిసిపల్ కార్యాలయం ఆర్వో ఛాంబర్‌లో పార్టీల నాయకులతో కౌంటింగ్ అంశాలపై సూచనలు చేశారు. కౌంటింగ్ వద్ద స్టేట్ పోలీస్, స్పెషల్ బెటాలియన్, సీఏపీఎఫ్ వంటి మూడంచెల తనిఖీ ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అబ్జర్వర్, ఆర్వో, ముగ్గురు ఏఆర్వో తహసీల్దార్లు, ముగ్గురు ఏఆర్వో ఎంపీడీవోలు ఉంటారన్నారు. సమావేశంలో పార్టీల నాయకులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

అపారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో డ్రెయినేజీల ఆక్రమణ వలన పలు ప్రాంతాలు కొద్దిపాటి వర్షానికే నీట మునిగిపోతున్నాయని మునిసిపల్ కమిషనర్ విజయసారథి అన్నారు. మంగళవారం డ్రెయినేజీల్లో సిల్ట్ తీసే కార్యక్రమం మొదలుపెట్టారు. కమిషనర్ విజయసారథి మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే బస్టాండ్ సెంటర్లో నీరు నిల్వ ఉండిపోతుందని, అపారిశుధ్యం తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముందుగా బస్టాండ్ వెనుక ఉన్న డ్రెయినేజీలో సిల్ట్ తీయిస్తున్నామని తద్వారా మురుగునీరు పారుదల వేగంగా ఉంటుందన్నారు. పట్టణ ప్రజలకు పారిశుధ్యం ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రధాన మురుగు బోదుల్లో ప్రక్షాళన చేపట్టామన్నారు. మునిసిపల్ డీఈ రాజ్‌కుమార్, ఏఈ సాంబశివుడు, కాంట్రాక్టర్ బెజవాడ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

భూముల కౌలు హక్కునకు టెండర్ - కమ్- బహిరంగ వేలం ప్రకటన

[illegible] 2024-2025 నుండి 2026-2027 సం॥ [illegible] తేది.11.03.2008 [illegible] ది. 12.06.2024 [illegible]

క్ర. సం.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	[illegible]	[illegible]	19.85	[illegible]	[illegible]	[illegible]
2	[illegible]	[illegible]	8.12	[illegible]	రూ.4000/-	[illegible]

అంతర్వేది
తేది.26.05.2024

టి.నాగలక్ష్మి
కార్యనిర్వహణాధికారి
సెల్ : 98491 14915

దేవాదాయ ధర్మాదాయ శాఖ– పెనుమంట్ర గ్రూప్ దేవాలయములు
పెనుమంట్ర గ్రామం మరియు పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, సెల్ .99630 45762
భూముల లీజు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

[illegible] తేది : 11-03-2008 [illegible] తేది:14-06-2024 (శుక్రవారం ఉదయం వద్ద).

వ. నెం.	దేవస్థానం – గ్రామం	ఆర్.యస్. నెంబరు	విస్తీర్ణం	లీజు వివరం	వేలం పాట సమయం	పాట ధరావత్తు	[illegible]
1.	శ్రీ[illegible] అమ్మవారి దేవస్థానం–పెనుమంట్ర	164/1 172/1 174/4 201/3	0.19 0.09 3.47 0.18	2024–25 లు 26–27	ది.14 6 24 ఉ.గం.10.00కు	5,000/-	50,000/-
2.	శ్రీ[illegible] అమ్మవారి దేవస్థానం–పెనుమంట్ర	300/3	1.3	2024–25 లు 26–27	ది.14 6 24 ఉ.గం.10.00కు	5,000/-	50,000/-

[illegible]

ది.27.05.2024.
గ్రామం:పెనుమంట్ర

కార్యనిర్వహణాధికారి
పెనుమంట్ర గ్రూప్ దేవాలయములు
పెనుమంట్ర

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం


ఉచ్చుల స్టాలిన్

యలమంచిలి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా నవరత్నాల పేరిట అమలు చేసిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువస్తున్నాయని ఆ పార్టీ పాలకొల్లు నియోజకవర్గ జేసీఎస్ బూత్ ఇన్‌చార్జి ఉచ్చుల స్టాలిన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట ఉన్నారని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ఉవ్విళ్లూరుతున్నారన్నారు. కూటమి అధికారంలోకి వస్తుందనే భ్రమలో ఆ నాయకులున్నారని, వారి భ్రమలన్నీ జూన్ 4న పటాపంచలు అవుతాయన్నారు. జూన్ 9న విశాఖపట్నంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com





